TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :10 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.04.08.2025 పేజీలు : 8, వెల:రూ.1.00

## బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అడ్డుకుంటాం..

రామగుడు :అమృత్ తెలంగాణ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అడ్డుకుంటామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తున్న ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తానూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గోదావరి వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సిడబ్ల్యూసి వద్ద ఫిర్యాదు చేసి ప్రాజెక్టును అడ్డుకున్నామని, ప్రభుత్వ అభ్యంతరాలతో ఆ ప్రతిపాదనను తిరస్కరించారని తెలిపారు. ఈ అంశాన్ని అన్ని వేదికలపైనా, న్యాయపరంగానూ వ్యతిరేకిస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహా కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి ఆదివారం కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గానికి చెందిన పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రాష్ట్రంలోని 3.17కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. గత ప్రభుత్వం సరఫరా చేసిన దొడ్డు బియ్యంతో 80 శాతం అక్రమాలు, రీసైక్లింగ్ జరిగేవని ఆయన ఆరోపించారు.

తమ ప్రభుత్వం రూ.13 వేల కోట్ల వ్యయంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని, దేశంలో 84శాతం జనాభాకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 8.64లక్షల కొత్త రేషన్‌కార్డులు జారీ చేయగా మొత్తం కార్డు సంఖ్య 98.58లక్షలకు చేరిందని వెల్లడించారు.ఆగస్టులోగా 'నారాయణపూర్' భూసేకరణ నిధులిస్తాంనారాయణపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు భూసేకరణకు అవసరమైన నిధులను ఆగస్టు నెలలోనే మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.



ఈ రిజర్వాయర్ పూర్తి చేయడం ద్వారా చొప్పదండి, వేములవాడ నియోజకవర్గాల్లో వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేసి మిగిలిన 10 శాతం పనులను నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, తమ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సివిల్ సప్లైస్ ఎండీ చౌహాన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లిల్లీపుట్ నాయకుడు నాపై విమర్శలు చేస్తున్నాడు: కవిత

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ నేతల తీరుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఇంటి ఆడబిడ్డపై వ్యాఖ్యలు చేస్తే బీఆర్ఎస్ సోదరులు ఎవరూ మాట్లాడలేదు అని తీవ్ర స్థాయిలో ఆవేదన చెందారు. తన మీద వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్‌లోని పెద్ద నాయకుడి కుట్ర ఉందని సంచలన ఆరోపణలు చేశారు. మరోవైపు.. నల్లగొండలోని ఓ బీఆర్ఎస్ నాయకుడు ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండలో ఆయన ఒక్కడు గెలిచి మిగిలిన సీట్ల ఓటమికి కారణమయ్యాడని మండిపడ్డారు. అలాంటి లిల్లీపుట్ నేత కూడా నా మీద మాట్లాడుతన్నాడని సీరియస్ అయ్యారు. అసలు కేసీఆర్ లేకపోతే ఆ లిల్లీపుట్ లీడర్ ఎవరు? అని ప్రశ్నించారు. అలాగే



తెలంగాణలో 72 గంటల నిరాహార దీక్షకు ప్రభుత్వానికి, పోలీసులను అనుమతి కోరాం. ప్రభుత్వం అనుమతి విషయంలో ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. నిరాహార దీక్ష అనుమతి కోసం కోర్టుకు వెళ్ళాము.. కోర్ట్ మాకు అనుమతి ఇస్తుంది అనే నమ్మకం ఉంది. గాంధేయ మార్గంలో దీక్ష చేస్తాం. సానుకూల దృక్పథంతో ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరుతున్నాం. 42 శాతంలో ముస్లింలు ఉన్నారో లేదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు.. ఉన్నారా లేదా స్పష్టత ఇవ్వాలి. ముస్లిం రిజర్వేషన్ల విషయంలో ఏం చేస్తారో ప్రభుత్వం చెప్పాలి. దొంగనే దొంగ అన్నట్టుగా ఉంది బీజేపీ వాళ్ళ ధర్నా..

## సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలందించేందుకు వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించాలని నిర్ణయించింది. ఈ విషయంపై శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్‌ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా అందులో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మంత్రి తెలిపారు. మిగిలిన వాటికి దశల వారీగా ఆధునిక సౌకర్యాలతో నిర్మించనున్నట్టు తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకే చోట ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని నిర్మించనున్నట్టు



చెప్పారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకుగాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి, పటాన్‌చెరు కలిపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పోరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మిస్తామని తెలిపారు.

## ఐవీఎఫ్, సరోగసీ దందాపై కఠిన చర్యలు

హైదరాబాద్.అమృత్ తెలంగాణ: సంతానం కోసం తపిస్తున్న దంపతుల ఆశను ఆసరాగా చేసుకుని, ఐవీఎఫ్, సరోగసిని వ్యాపారంగా మార్చి దందాకు పాల్పడుతున్న ఐవీఎఫ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నతాధికారులను ఆదేశించారు. సష్టి తరహా ఘటనలు పునరావృతం అవకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐవీఎఫ్ క్లినిక్‌లలో తనిఖీలు, నియంత్రణ కోసం ఉన్నతాధికారులతో కమిటీని నియమించాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూకు మంత్రి సూచించారు. ఈ మేరకు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నేతృత్వంలో



ఆరోగ్యశ్రీ సీఈవో, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ సభ్యులుగా కమిటినీ నియమిస్తూ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ ప్రయివేటు ఐవీఎఫ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించనున్నారు. ఆయా సెంటర్లపై ఇదివరకే నమోదైన కేసుల వివరాలు సేకరించనున్నారు. ఆయా సెంటర్ల అనుమతులు, రిజిస్ట్రేషన్ల వ్యాలిడిటీ వంటి అంశాలను పరిశీలించనున్నారు. ఈ ప్రక్రియను పది రోజుల్లో పూర్తి చేసి, నివేదిక అందించాలని కమిటీని ప్రభుత్వం ఆదేశించింది.



# కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆర్ఎస్ చింతలబోరి నాయకుడు స్వాగతం పలికిన ఆడే గజేందర్

**బిఆర్ఎస్ పార్టీ మాటలకే పరిమితమైంది, బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలో రావడం కాలానే - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**



కాంగ్రెస్ పార్టీలో చేరిన దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నేరడిగొండ పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో సోనాల మండలంలోని చింతలబోరి గ్రామ బిఆర్ఎస్ నాయకుడు - జోగి సమాజ్ అధ్యక్షుడు నాగనాథ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ అభివృద్ధి ఆడే గజేందర్ గారితోనే సాధ్యమని, వారి చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అద్భుతం అని అభివృద్ధిలో భాగస్వామ్యం అవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలో రావడం కాలానే అని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేదవారికి చేరుతున్నాయి అని కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగనాథ్ వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో చింతలబోరి మాజీ సర్పంచ్ బుర్కె రాందాస్, నాయకులు కేంద్రే మాధవ్ రావు పటేల్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, యండి సద్దాం, గజ్జెల అశోక్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆర్మూర్ లో జనహిత పాదయాత్రలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క



అమృత్ తెలంగాణ నిజాంబాద్ న్యూస్ : ఆర్మూర్: జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కు కొనసాగింపుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ శనివారం చేపట్టిన జనహిత పాదయాత్రలో మంత్రి సీతక్కతో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. ఈ యాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపింది. దాదాపు మూడున్నర గంటల పాటు 10 కిలో మీటర్లు పాదయాత్ర సాగింది. ఆర్మూర్ టౌన్ లోని ఆలూర్ రోడ్డులో పాదయాత్రకు ముందు ఏఐసీసీ ఇన్ చార్జి మీనాక్షీనటరాజన్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ పాదయాత్రలో మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ... తెలంగాణను దేశానికి రోల్ మోడల్గా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షుడిని పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళెం నారాయణ రెడ్డి ఇటీవల కోతుల దాడిలో కాలు విరగడంతో నివాసంలో పరామర్శించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి సందర్బంగా ఆరోగ్య పరిస్థిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట, మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి ,మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు,అలీం, రెండ్ల రాజన్న, ఎండి అఫ్సర్ ,sk రహీమ్, సముల్లఖాన్ ,ఇచ్చోడ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# వేంపల్లిలో హత్య

మల్లాపూర్ అమృత్ తెలంగాణ ఆగస్టు 3: జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన సకినపల్లి కాశీం (60) అనే వృద్ధుడు శనివారం రోజు దారుణ హత్యకు గురయ్యాడు. తన ఇంటికి సమీపంలోనే కొందరు దుండగులు దాడి చేసి చంపేశారు. భూ తగాదాలే ఈ హత్యకు కారణమై ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా, వృద్ధుడి హత్య విషయం తెలుసుకున్న మెట్పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్సై రాజు ఘటనాస్థలికి చేరుకున్నారు. ఘటనాస్థలిని పరిశీలించిన వారు.. స్థానికులను అడిగి హత్యకు గల వివరాలను ఆరా తీశారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు.

# జీవితంపై విరక్తి చెంది యువకుడి మృతి...

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఆగస్టు 3 అమృత్ తెలంగాణ నర్సాపూర్ మండలంలోని కుస్లి గ్రామానికి చెందిన తోకల చిన్న సాయిలు,28 గత నాలుగు సంవత్సరాల నుండి మద్యానికి బానిస కావడంతో . అప్పటి నుండి భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో. భార్య లేని జీవితం ఇక వ్యర్థం అనుకొని జీవితంపై విరక్తి చెంది నిన్న రాత్రి సమయంలో చిన్న సాయిలు అతిగా మద్యం తాగి ఆదివారం ఉదయం ఉరివేసుకొని మృతి చెందడం జరిగింది గ్రామానికి చెందిన ముచ్చల గంగామణి తన ఇంటికి దగ్గరలో గల పల్లె ప్రకృతి వనం దగ్గర ఉన్న క్రీడా ప్రాంగణం బోర్డు కు ఉరివేసుకొని మృతి చెందిన విషయాన్ని గమనించి సాయిలు అన్న నడిపి సాయిలు కు తెలిపినది. చిన్న సాయిలు మద్యం మత్తులో జీవితంపై విరక్తి చెంది త్రాడుతో ఉరివేసుకొని చనిపోయినాడు అని తన అన్న తోకల నడిపి సాయిలు పోలీస్ స్టేషన్ నర్సాపూర్ జి యందు దరఖాస్తు ఇవ్వగా ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

# ఎస్సీ ఎస్టీ జిల్లా మానటి రింగ్ కమిటీ సభ్యులు అయిండ్ల శశికాంత్ సన్మానించిన తాసిల్దార్ బత్తుల విశ్వంభర్ ఎంఈఓ ఆశన్న




శశికాంత్ సన్మానిస్తున్న మాల సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : అదిలాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ ప్రజల కోసం పనిచేయాలని సూచనలు చేశారు శశికాంత్ పనిచేస్తూ జిల్లాలోని మంచి పేరు రావాలని ఎస్సీ ఎస్టీల కోసం జిల్లా మొత్తం తిరగాలని ప్రజల సమస్యల ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తెలిపారుఎమ్మార్వో ఎంఈఓ సూచనలు తెలియజేశారు ఈకార్యక్రమంలో మాలసంఘం నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు

# పేకాట స్థావరంపై CCSపోలీసుల దాడి

**పోలీసుల అదుపులో 4 గురు, 4350/- రూపాయలు స్వాదీనం**

మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 03 మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో CCS పోలీసు లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 4 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.4350 /రూపాయలు, 4 మొబైల్ ఫోన్స్ సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని మెట్ పల్లి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ యొక్క దాడిలో CCS ఎస్.ఐ రాజు,కానిస్టేబుల్స్ వినోద్ , రమేశ్ , కమలాకర్, సాజిద్ పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పును అనుసరించి 15 మంది సభ్యులను శాశ్వతంగా తొలగించిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్




అమృత్ తెలంగాణ ప్రతినిధి కరీంనగర్ బ్యూరో న్యూస్ : కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ వార్షిక సర్వసభ్య సమావేశం ఆదివారం చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యనిర్వహణాధికారి నునుగొండ శ్రీనివాస్ సమక్షంలో జరిగింది ఇట్టి సమావేశంలో బ్యాంకు యొక్క ఆస్తులు అప్పుల వివరాలు ప్రవేశపెట్టారు అనంతరం అధ్యక్షులు గడ్డం విలాస్ రెడ్డి పలు తీర్మానాలను సభ ముందు ఉంచారు ఇట్టి తీర్మానంలో తెలంగాణ హైకోర్టు తీర్పును సభ ముందు ఉంచి అక్రమాలకు పాల్పడిన పాత కమిటీకి సంబంధించిన సభ్యులను శాశ్వతంగా తొలగించడానికి సర్వసభ్య సమావేశం నుంచి ఆమోదం తీసుకున్నారు తీర్మానం ప్రకారం గతంలో పనిచేసిన 2007 నుండి 2017 వరకు ఉన్నటువంటి పాలకవర్గ సభ్యులైన కర్ర రాజశేఖర్ ఎండి సమియుద్దీన్ ఈ లక్ష్మణ్ రాజు వరాల జ్యోతి దేశ వేదాద్రి అనరాసు కుమార్ కే రవి సరిల్ల ప్రసాద్ వజీర్ అహమ్మద్ తాటికొండ భాస్కర్ బాశెట్టి కిషన్ బొమ్మరాతి సాయికృష్ణ దునిగంటి సంపత్ తాడ వీరారెడ్డి ముద్దసాని క్రాంతి లను బ్యాంక్ సభ్యత్వ నుండి శాశ్వతంగా తొలగిస్తూ సమ ఆమోదం తెలిపింది అలాగే బైలాట్ నంబర్ 2 కు సంబంధించి గతంలో ఉన్న బైలా ప్రకారం వ్యవహారిక విస్తీర్ణం ఉమ్మడి జిల్లా ఉన్నదానిని పాతబైలా ప్రకారం పది కిలోమీటర్లు గా సభ ఆమోదం తెలిపింది ఎక్కడైతే బ్రాంచ్ ఓపెన్ చేస్తారో ఆ బ్రాంచ్ పరిధిలో పది కిలోమీటర్లుగా ఇకనుండి బ్యాంకు పరిధిగా వ్యవహరిస్తారు ఈ వార్షిక సర్వ సభ్య సమావేశంలో సభ్యులు మడుపు మోహన్ ముక్క భాస్కర్ రేగొండ సందీప్ మూల లక్ష్మి విద్యాసాగర్ మంగి రవీందర్ నాగుల సతీష్ మార్గరాజు గంజి అంజయ్య తో పాటు బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి నునుగొండ శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో సభ్యుల తోపాటు కళ్యాణపు ఆగయ్య బొమ్మ ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సవాళ్ళు కాదు యూరియా కావాలి? గోపిడి లక్పతి రెడ్డి

**అధిక బస్తాలు మీకే ఇస్తే సన్న చిన్నకారు రైతులకు ఏమి ఇవ్వాలి? మాజీ ఎంపీపీ నేరేళ్ల దేవేందర్ కాంగ్రెస్ - బిఆర్ఎస్ గరం గరం**

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 03 మండలంలోని తిమ్మాపూర్లో రైతుల ఆవేదన పడుతూ తిమ్మాపూర్ సొసైటీలో ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు వేచి చూసిన కేవలం రెండు సంచులు ముదు సంచులు మాత్రమే ఇస్తున్నారని అలా ఐతే రైతు ఎలా వ్యవసాయం చేస్తారు చేనులో ఉండి వ్యవసాయం చేస్తారా లేక యూరియా కోసం పడిగాపులు కాస్తూ ఉండాల అని బీఆర్ఎస్ నాయకులు గోపిడి లక్పతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాళ్లు విసురుకోవడం అపి ప్రభుత్వంచే తక్షణమే రైతులకు సరిపడా యూరియా తెప్పించి యూరియా కొరత తీర్చాలని కోరారు అక్కడ తిమ్మాపూర్ రైతులు,మునిగంటి శ్రీనివాస్, బోడ రాజు లు పాల్గొన్నారు..

మీకే అధిక బస్తాలు ఇస్తే చిన్న సన్నకారు రైతులకు ఏమి ఇవ్వాలి. మాజీఎంపీపీ నేరేళ్ల దేవేందర్



అధిక బస్తాలు మీకే ఇవ్వాలా,చిన్న సన్నకారు రైతులకు ఇయ్యద్ద.. అని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ నేరేళ్ల దేవేందర్ ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నం మండలం లో గతంలో కంటే ఎక్కువ పర్టీలైజర్ అందించండం జరిగిందని,2023 జూన్ జులై లో 1450మెట్రిక్ టన్నుల యూరియా సప్లై చేస్తే, గత సంవత్సరం 1680 మెట్రిక్ టన్నులు సరఫరా చేస్తే, ఈ సంవత్సరం జూన్ జులై ఆగస్టు 2వ తేదీ వరకు 1710 మెట్రిక్ టన్నుల యూరియా ప్రభుత్వం సరఫరా చేసిందని కావాలని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఉదేశ్య పూర్వకంగా ప్రభుత్వం పై బురద చల్లాలని చూస్తున్నారనీ, ఎవరు ఎన్ని చేసిన ఇది ప్రజా ప్రభుత్వం అని రైతుల ప్రభుత్వం అని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ వివరణ ఇచ్చారు.

# ఖానాపూర్ నియోజకవర్గంలో జనహిత పాదయాత్రకు జన నీరాజనం

**పాదయాత్రలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క**





అమృత్ తెలంగాణ ఖానాపూర్ నియోజకవర్గ న్యూస్ : ఖానాపూర్: ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదివారం నిర్మల్ జిల్లాలో చేపట్టిన జనహిత పాదయాత్రకు ప్రజలు,పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనం పలికారు. ఖానాపూర్ నియోజకవర్గం సూర్జాపూర్ గ్రామం వద్ద గజమాలతో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పాదయాత్రలో భాగంగా మీనాక్షి నటరాజన్ వెంట టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి అనసూయ సీతక్క,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, పార్టీ శ్రేణులు, ప్రజలు నడిచారు. సుర్జాపూర్ గ్రామ శివారు నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు జనహిత పాదయాత్రకు తరలిరావడంతో రహదారులు కిటకిటలాడాయి. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జిగా నియమితులైన తర్వాత మొదటిసారిగా ఖానాపూర్ నియోజకవర్గానికి సుగుణక్క రావటంతో పాదయాత్రలో ఆమె వెంట మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,ఉమ్మడి జిల్లాకు చెందిన ఇందిరా ఫెల్లోషిప్ కోఆర్డినేటర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గని ప్రమాదంలో సింగరేణి కార్మికుడు మృతి



రామకృష్ణాపూర్ :అమృత్ తెలంగాణ: మందమర్రి ఏరియా కేకే 5 గనిలో జరిగిన ప్రమాదంలో రామకృష్ణాపూర్ పట్టణం శ్రీనివాస్ నగర్కు చెందిన సింగరేణి కార్మికుడు రాచపల్లి శ్రావణ్ కుమార్ మృతి చెందాడు. తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం కేకే 5 గనిలో ఎస్టీల్ యాక్టింగ్గా పని చేస్తున్న శ్రావన్ కుమార్ ఎస్డీఎల్ యంత్రం వెనుక భాగం తగలడంతో పక్కనే ఉన్న లాడీస్ మధ్యలో ఇరుక్కుపోయాడని తెలిపారు. సమాచారం అందుకున్న గని అధికారులు రామ కృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలిచంగా వైద్యులు ప్రథమ చికిత్స అందజేనసి కరీంనగర్ ఆసుపత్రికి రెఫర్ చేయగా మార్గ మధ్యంలోనే చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పలు యూనియన్ సంఘాల నాయకులు ఆసుపత్రికి చేరుకొని యాజమాన్యం అనుసరిస్తున్న తీరుపై ధ్వజమెత్తారు. లాభాల ఆర్జనే ధ్యేయంగా కార్మికులపై పని భారం మోపుతూ రక్షణ విషయంలో నిర్లక్షంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. శ్రావణ్ మృతికి యాజమాన్యమే బాధ్యత వహించి కుటుంబ సభ్యుల్లో ఒకరికి తక్షణమే ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మృతుడికి రావాల్సిన బెనిఫిట్స్ త్వరలోనే అందజేస్తామని, ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని అధికారులు హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మృతుడి కుటుంబాన్నిపరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బిఆర్ఎస్ లో చేరికలు స్వాగతం పలికిన మాజీ మంత్రి జోగు రామన్న



మాజీ మంత్రి జోగు రామన్న సన్మానిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన పలువురు బి ఆర్ఎస్ పార్టీలో చేరికలు బేలా మండల్ అవాల్ పూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన పార్టీ చేరికల కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. గ్రామస్తులు నాయకులు జోగు రామన్న శాలువాతో ఘనంగా సత్కరించి మంగళ హారతులతో, డప్పు చప్పుల మధ్య టపాసులు పేలుస్తూ ఘనస్వాగతాన్ని పలికారు. అనంతరం పలువురు యువకులకు బి ఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించి అభినందనలు తెలియజేశారు. రైతు సంక్షేమానికి పాటుపడిన కేసీఆర్ మళ్ళీ సీఎం కావాలని ఆ దిశగా సంకల్పంతో పనిచేస్తామని పేర్కొన్నారు.. బీర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# చందా పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు

**రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సూచన.**

**ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా వసూళ్లకు పాల్పడితే చర్యలు.**

**యువత మరియు కమిటీ సభ్యులు డబ్బు రూపేనా, వస్తు రూపేనా ప్రజలను ఇబ్బందులకు గురి చేయరాదు**

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**



ఆదిలాబాద్ డిఎస్పీ జీవన్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదిలాబాద్ సబ్ డివిజనల్ వ్యాప్తంగా యువత మరియు గణపతి కమిటీ సభ్యులు ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా చందారూపైన వసూళ్లకు పాల్పడితే బాధితుల ఫిర్యాదుల మేరకు వారిపై చట్టపకారం చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలు ఇష్టప్రకారం ఇచ్చిన వాటిని మాత్రమే స్వీకరించాలని, బలవంతంగా డబ్బులను వస్తువులను వసూలు చేసిన ఎడల చర్యలు తప్పవని తెలిపారు. ఈనెల చివరి వారంలో రానున్న వినాయక చవితి సందర్భంగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాల నిర్వహించుకోవడానికి పటిష్ట ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా ఎలాంటి సంఘాలు కమిటీ సభ్యులు బలవంతంగా వసూళ్లకు పాల్పడిన యెడల డయల్ 100 కు తెలియజేయాలని సూచించారు. వినాయక విగ్రహాల తయారీ దారులు విగ్రహాల రక్షణ కై 24 గంటల కాపలా ను నియమించుకోవాలి. విగ్రహాల రక్షణ చర్యలు తీసుకోవాలని అందరికీ నోటీస్ లు ఇవ్వడం జరిగింది.

# నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్

**ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం**

**ఆగస్ట్ 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 నిబంధనలు వర్తిస్తాయి,**

**ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 31 ఆగస్టు 2025 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం పోగు అవుట వంటివి నిషేధం రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము.నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పి పేర్కొన్నారు.




# నేడు మోస్రా మండల కేంద్రానికి మంత్రి సీతక్క రాక

మోస్రా :అమృత్ తెలంగాణ: నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రానికి ఆదివారం మోస్రా మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం కాబడిన సమయుకృత మండల కార్యాలయంతో పాటు జనరల్ ఫంక్షన్‌హాల్‌ను తెలంగాణ శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ వర్గీయులు తెలియజేశారు. మంత్రి సీతక్క రాకతో మండల పరిధిలోని రాజకీయ నాయకులతో పాటు మండలాధికారులు హడావిడిగా పనులలో నిమగ్నమయ్యారు. శనివారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్




మహతో పాటు మోస్రా తహసీల్దార్ రాజశేఖర్, ఎంపిడివో కె. శ్రీనివాస్, పనులను చక్కబెట్టడంలో నిమగ్నమయ్యారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు: ఆది శ్రీనివాస్

రుద్రంగి: అమృత్ తెలంగాణ: వేములవాడ నియోజకవర్గంలోని ఇల్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 3500ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఇండ్లు పొందిన ప్రజలు అభిమానంతో సీఎం రేవంత్‌రెడ్డి ఫోటోలు పెట్టుకున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని, అమలు కానీ తెలంగాణ రాష్ట్రంలో



అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, డీసీసీ కార్యదర్శి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు గట్ల మీనయ్య, పొద్దుపొడుపు లింగారెడ్డి, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, బీసీ మండల అధ్యక్షుడు గండి నారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎర్రం గంగ నరసయ్య, తర్రె లింగం, మాడిశెట్టి అభిలాష్, నాయకులు ఎర్రం రాజలింగం, పల్లి గంగాధర్, మోతి నరసయ్య, గుగ్గిళ్ళ శ్రీధర్, మహిపాల్, సూర యాదయ్య, దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, దాసరి గంగరాజం, గండి అశోక్, అంబటి శ్రీధర్, అధికారులు తహసిల్దార్ పుష్పలత, ఎంపీడీవో నటరాజన్, హౌసింగ్ డీఈ సాజిద్, పీడీ శంకర్‌రెడ్డి, ఏఈ రాంమోహన్, కార్యదర్శి రాందాస్, స్థానిక పోలీసులు, మహిళలు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి

ఆర్మూర్ :అమృత్ తెలంగాణ: విద్యార్థి దశ నుంచి ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని సమాచార హక్కు చట్టం జిల్లా కన్వీనర్ న్యాయవాదిగా టాడి ఆనంద్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఆదివారం సమాచార హక్కు చట్టంపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థినులు విద్యార్థి దశ నుండి ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని చెప్పారు. గ్రామపంచాయతీ మొదలుకొని పార్లమెంట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో తమకు కావాల్సిన సమాచారం ఈ చట్టం ద్వారా తెలుసుకోవచ్చు అని చెప్పారు. ఈ చట్టం వజ్రాయుధం రామబాణం లాంటిదని చెప్పారు దేశవ్యాప్తంగా పట్టి పీడిస్తున్న అవినీతి అంతం చేసినందుకు చట్టం ఎంతో దోహద పడుతుంది అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయం నుండి దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ శాఖ నుండి సమాచారం అందకపోతే పై అధికారికి అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. సమాచారం అసంతృప్తి, తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం దరఖాస్తారునికి తప్పుడు సమాచారం ఇచ్చిన అసంపూర్తి సమాచారం ఇచ్చిన అధికారికి దినసరి 250 చొప్పున 25 వేల రూపాయలకు ఉంచకుండా తగిన రుసుమును ప్రభుత్వం ద్వారా రాబట్టుకునే




అవకాశం ఉంది అని అన్నారు. అలాగే సాధించిన విజయాలు వివరంగా తెలిపారు. జీవించే హక్కు భంగం కలిగిన సందర్భాల్లో 48 గంటల్లో సమాచారం ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డెన్ షబానా బేగం , విద్యార్థినిలు పాల్గొన్నారు.

# 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేసింది ఏంటి? చర్చకు సిద్ధమా?:

వేములవాడ : అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తే, దానిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తమ మాటలు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్లపై మొదటి విడతలో భాగంగా 144 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేయగా, రెండో విడతలో 600 మందికి పైగా, ఆ తర్వాత మిగతా అర్హులకు కూడా ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. సుమారు 2000 మందికి పైగా లబ్ధిదారులు ఉన్నారని, వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, నిరుపేదలకు ఇళ్లు లేకపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు.

గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కేవలం 18 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై రాజన్న గుడి వద్ద బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రూ. 150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధికి, రూ. 47 కోట్లతో రోడ్డు వెడల్పు




పనులకు కృషి చేస్తున్నారని తెలిపారు. అయితే ఈ అభివృద్ధి పనులను బీఆర్ఎస్ నాయకులు కావాలనే అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

గత పదేళ్లలో ప్రతి పథకంలోనూ బీఆర్ఎస్ నాయకులు దోచుకున్నారని, ముఖ్యంగా దళిత బంధు, బీసీ బంధు పథకాలలో సగం సగం పైసలు పంచుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన బాధతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. గత పాలకులలా కాకుండా తమ నాయకుడు అనునిత్యం ప్రజల్లో ఉంటున్నారని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని వివరించారు.

బీఆర్ఎస్ నాయకులు తమ మాటలను అదుపులో పెట్టుకోకపోతే, రానున్న రోజుల్లో ప్రజల నుంచి ఇంకా ఎక్కువ చీత్కారాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికపు రాకేష్, తోపాటు తదితరులు ఉన్నారు.

# ఉచిత కంప్యూటర్ విద్యను అందించడం అభినందనీయం



రామగిరి.అమృత్ తెలంగాణ: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్యను అందించడం అభినందనీయమని కమాన్పూర్ ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పరిధిలోని శివరాం నగర్ లో ఆధ్య కంప్యూటర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా కంప్యూటర్ బేసిక్స్ లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శనివారం ఇనిస్టిట్యూట్ లో ఏర్పాటుచేసిన సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ రెడ్డి మాట్లాడారు. కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన తిమ్మరాజు వంశీ , హైదరాబాద్ లో కంప్యూటర్ సంస్థను నిర్వహిస్తూనే ఉమ్మడి కమాన్పూర్ రామగిరి మండలాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్యను అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మరాజు ప్రభాకర్ రావుతో పాటు ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ చంద్రకాంత్, ఇన్స్ట్రక్టర్ బండారు వికాస్ పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తీజ్ ఉత్సవాలు



కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో జులై 25 వ తేదీ నుండి ఆగస్టు మూడో తేదీ వరకు నిర్వహించిన తీజ్ ఉత్సవాలు విజయవంతంగా ముగిసాయని తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ జిల్లా గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే తీజ్ ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, యువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు. లంబాడ గిరిజనుల కుల దేవతకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహిళలు, యువతులు సాంప్రదాయ నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోధుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూబంజార సభ్యులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తు తరాలకు తమ తీజ్ పండుగ ప్రాముఖ్యతను తెలపడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తీజ్ పండుగ వేడుకల్లో సాంప్రదాయ గిరిజన దుస్తులతో మహిళలతో కలిసి ఆడిపాడారు.

తీజ్ పండుగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజన మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుండి వినాయక్ నగర్ గల రుక్మిణి ఛాంబర్ వద్ద గల సేవాలాల్ మహారాజ్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, టీచర్స్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే అసోసియేషన్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, రాజకీయ నాయకులు బంజారా నాయకులు తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 5న పింఛన్దారుల సన్నాహక సభకు తరలి వెళ్దాం: ఎమ్మార్పీఎస్



రామారెడ్డి :అమృత్ తెలంగాణ: ఈనెల 5వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్ లో పింఛన్దారుల సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నందున పింఛన్దారులంతా హాజరుకావాలని జిల్లా ఇన్చార్జి మంథని సామెల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వికలాంగుల, చేయూత పింఛన్దారులతో సమావేశాన్ని మండల అధ్యక్షులు ఎనకుర్తి రాజనర్సు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సామెల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా పింఛన్దారులకు డబల్ చేస్తామని చెప్పి 18 నెలలు గడుస్తున్న హామీని నెరవేర్చకపోవడం బాధాకరమని, ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వంపై పోరాడేందుకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శైలేష్, సీనియర్ నాయకులు కొత్తల యాదగిరి, మహిళా నాయకులు లక్ష్మీ, బాణాపురం లావణ్య, పద్మ, తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశంలో గీరెడ్డి మహేందర్ రెడ్డి



రామారెడ్డి :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్ర, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశం లో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గీ రెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం ఆర్మూర్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, లబ్ధిదారులను గుర్తించి లబ్ధి పొందేలా కాంగ్రెస్ సైన్యం కృషి చేయాలని, అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక సంఖ్యలో సర్పంచులతోపాటు ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలను కైవాసం చేసుకుంటామని అన్నారు.

# గుంతలమయంగా రోడ్డు.. పట్టించుకోని అధికారులు

రెంజల్ అమృత్ తెలంగాణ: రెంజల్ మండలం దూపల్లి రోడ్డుపై వెళ్లే వాహనదారులకు నరకాన్ని తలపిస్తోందని వాహనదారులు వాపోతున్నారు. దండిగుట్ట నుంచి దూపల్లి గేటు వరకు ఉన్న రోడ్డు గుంతల మయమై నరకాన్ని తలపిస్తుంది. ఈ రోడ్డుపై వెళ్లడానికి వాహనదారులు నానా అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుందనీ, రోడ్డు భవనాల శాఖ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమత్తులకు శ్రీకారం చుట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ రోడ్డుపై వెళ్లడానికి వాహనదారులు ముందుకు రావడం లేదు. నవీపేట్ మీదుగా జాన్కంపేట్ ద్వారా వాహనదారులు వెళ్లాల్సి వస్తుంది. రెండు కిలోమీటర్లు దూరమైనప్పటికీ వారు ఈ రోడ్డు మార్గం ద్వారా వెళ్లడానికి ఇష్టపడడం లేదు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులకు చేయించాలని వారు కోరుతున్నారు.






# పిట్ట గోడ ఎక్కిన మస్త్ మస్త్ జవానీ



మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. అందానికి అందం ప్రతిభతో యువతరం హృదయాలను గెలుచుకున్న బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో నటవారసురాలిగా ఆరంగేట్రం చేసినా ఒక్కో సినిమాతో నటిగా పరిణతి చెందుతూ ఇప్పుడు సౌత్ లోను ఫాలోవర్స్ ని సంపాదించుకుంది. దేవరకొండ సరసన పాన్ ఇండియన్ మూవీ ఫ్లాపైనా కానీ, అనన్యకు క్రేజ్ తగ్గలేదు. సౌత్ నుంచి ఈ బ్యూటీని మరిన్ని ఆఫర్లు వరించనున్నాయి.. కానీ దానికి కొంత సమయం పట్టొచ్చు. మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. ఏడాది ప్రచారానికి కోటి పైగా అందుకుంటోందని సమాచారం. ఇప్పుడు అలాంటి ఒక బ్రాండ్ ప్రచారంలో భాగంగా పిట్టగోడ ఎక్కి ఫోజులిచ్చింది. టైట్ ట్రాక్ ధరించి పిట్టగోడపై ఈ సన్నజాజి ఇచ్చిన ఫోజ్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అనన్య ఫ్యాన్స్ ఈ ఫోటోగ్రాఫ్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. అయ్యేదెప్పుడు బాస్! బ్రింజాల్ ట్రాక్ లో అనన్య ఒంపు సొంపులు ఒక రేంజులో ఎలివేట్ అయ్యాయంటే బోయ్స్ కితాబిచ్చేస్తున్నారు. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2లో అనన్య పాండే నటనకు మంచి పేరొచ్చింది. బ్రిటీషర్ల పాలనలో జలియన్ వాలాబాగ్ దురంతం అనంతరం జరిగిన కోర్ట్ రూమ్ సన్నివేశాల్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారని ప్రశంసలు కురుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ ఈ సినిమాని వీక్షించి ఇప్పుడు రివ్యూ ఇవ్వడం ఆసక్తి ని కలిగిస్తోంది. అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు.

# థై స్లిట్ గౌనులో నటి -క్లూజివ్ భంగిమ

మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. కానీ రూహీ మోడలింగ్ లో రాణించినంతగా సినిమాలతో రాణించలేదన్నది వాస్తవం. కింగ్ ఫిషర్ క్యాలెండర్ గర్ల్ గా ఫోటోషూట్లతో పాపులరైన రూహీ, ఆ తర్వాత బాలీవుడ్ లో మాధుర్ భండార్కర్ అటుపై వరస చిత్రాల్లో నటించింది. కానీ ఏవీ ఆశించిన సక్సెస్ ని ఇవ్వలేదు. .అయ్యేదెప్పుడు బాస్! చాలా కాలం తర్వాత టాలీవుడ్ లో మోసగాడు చిత్రంతో అడుగుపెట్టింది. రూహీ ఇప్పటికీ హిందీ, తెలుగు చిత్రాల్లో నటించాలని కలలు కంటోంది. కానీ ఆశించిన అవకాశాలేవీ వరించలేదు. రూహీ వెబ్ సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లోను నటించింది. కానీ ఇటీవల ఈ అవకాశాలు కూడా లేవు. ప్రస్తుతానికి మోడలింగ్ అసైన్ మెంట్స్ తో కాలం నెట్టుకొస్తున్న ఈ బ్యూటీ ఇన్ స్టా అభిమానులకు నిరంతర ట్రీట్ ని కొనసాగిస్తోంది. తాజాగా రూహీ రెడ్ హాలి లుక్ ఇంటర్నెట్లో వైరల్ గా మారింది. థై స్లిట్ ఫ్రాక్ లో రూహీ



రకరకాల భంగిమల్లో చెలరేగిపోయింది. తాజా ఫోటోషూట్ లో ఎక్స్ క్లూజివ్ థై స్లిట్ ఎలివేషన్ కి చెందిన ఫోటోగ్రాఫ్ ఇప్పుడు ఇంటర్నెట్లో వైరల్ గా మారింది. అందాల రూహీ ఈ భంగిమలో చాలా హాలి గా, స్పెషల్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రూహీ 2023లో సోషల్ కరెన్సీ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించిన ఎలాంటి సమాచారం రాలేదు.

# కథ విన్నప్పుడే ఆ విషయం ఫిక్సయ్యా

అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. కెజిఎఫ్1, కెజిఎఫ్2 సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించిన శ్రీనిధి ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. .అయ్యేదెప్పుడు బాస్! కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని,



అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది.

# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com